క్లుప్తంగా

బల్దియా కార్మికులకు సామగ్రి పంపిణీ



కామారెడ్డి టౌన్ : మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న కార్మికులకు సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందుప్రియ చేతుల మీదుగా సామగ్రి పంపిణీ చేశారు. సానిటేషన్ కార్మికులతో పాటు, గణేశ్ నిమజ్జనం సందర్భంగా టేక్రియాల్ పెద్ద చెరువు దగ్గర పనిచేస్తున్న కార్మికులకు రేడియం జాకెట్, నైలాన్ గ్లౌసెస్, సిమ్మింగ్ ట్యూబ్స్, నైలాన్ రోప్, ఆప్రాన్స్, లైఫ్ జాకెట్ తదితర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

గుంతలను పూడ్చేదెవరు..?



బాన్సువాడ రూరల్ : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పలు గ్రామాల్లో రోడ్లు అధ్వానంగా మారాయి. రోడ్లపై భారీ గుంతలు ఏర్పడటంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ప్రతిరోజు ఎక్కడో ఒకచోట ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. వారం రోజుల క్రితం బుడిమి రోడ్డులో ప్రయాణికులతో వెళ్తున్న ఆటో గుంతలో పడి రోడ్డుకిందికి దూసుకెళ్లింది. ఎలాంటి ప్రాణాపాయం చోటుచేసుకోలేదు. వెంటనే గుంతలు పూడ్చకపోతే మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రయాణికులు వాపోతున్నారు.

తెలంగాణ విద్రోహదినంగా గుర్తించాలి



బాన్సువాడ : సెప్టెంబర్ 17న తెలంగాణ విద్రోహదినంగా గుర్తించాలని పీడీఎస్‌యూ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు బాల్‌రాజ్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన బాన్సువాడలో మాట్లాడుతు భూమి, భుక్తి, విముక్తి కోసం ఏడున్నర దశబ్దాల క్రితం తెలంగాణ ప్రజలు విజయ బావుట ఎగరవేశారన్నారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ విద్రోహదినంగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పీడీఎస్‌యూ నాయకులు లింగం, చరణ్, సాయినాథ్, శివకుమార్ తదితరులు ఉన్నారు.

రోడ్లపై చెట్లు నరకడంతో ఇబ్బందులు



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డి మండలంలోని మల్లయ్యపల్లి శివారులో చెట్లను నరకడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్ల వెడల్పు పనులలో భాగంగా కొమ్మలను నరికి అనంతరం చెట్టును తొలగించాల్సి ఉన్నప్పటికీ చెట్టును పూర్తిగా నరికి రోడ్డుకు అడ్డంగా ఉండడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

యోగా శిక్షకుడికి సన్మానం



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని ఆర్యక్షత్రీయ సంఘ భవనంలో సోమవారం యోగా శిక్షకుడు గంగారెడ్డిని శిక్షకులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గంగారెడ్డి ఉపాధ్యాయుడిగా పనిచేయడమే కాకుండా ఎంతో మందికి యోగా చేయడం నేర్పించాడన్నారు. యోగా నిర్వాహకులు సంగారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ శ్యాంరావు, గ్రామ పెద్దలు గంగారెడ్డి తదితరులున్నారు.

సీఐ, ఎస్సైలకు..



భిక్కనూరు : ఇటీవల మండలంలో కురిసిన వర్షాలకు ప్రజలకు సేవలు అందించిన భిక్కనూరు సీఐ సంపత్, ఎస్సై సాయికుమార్‌ను జాతీయ మానవ హక్కుల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షుడు మర్రి మహిపాల్, ప్రతినిధులు బురిగారి నర్సింలు,మెట్టు సందీప్, బీజేపీ కాచాపూర్ గ్రామశాఖ అధ్యక్షుడు అనిల్‌కుమార్, ప్రతినిధులు, సంతోష్‌రెడ్డి, మోహన్‌గౌడ్, నవీన్‌చారీలు పాల్గొన్నారు.



తాడ్వాయి మండల కేంద్రంలో గణేశ్ విగ్రహ శోభాయాత్ర



బీబీపేటలో..



బీర్కూర్‌లో..



గాంధారిలో నిమజ్జనానికి తరలుతున్న గణనాథుడు

గంగమ్మ ఒడికి గణనాథుడు

జిల్లావ్యాప్తంగా వినాయక విగ్రహాల నిమజ్జన శోభాయాత్ర సోమవారం అట్టహాసంగా సాగింది. చిన్నాపెద్దా అంతా కలిసి యాత్రలో ఉత్సాహంగా పాల్గొని ఆడిపాడారు. జిల్లాకేంద్రంలో వాహనాలను అందంగా అలంకరించి వాటిపై గణనాథులను ప్రతిష్ఠించి యాత్రలో పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



భిక్కనూరులో భజన చేస్తూ ఊరేగింపులో పాల్గొన్న విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థినులు



మాగిలో పూజలు చేస్తున్న మాజీ జెడ్పీటీసీ..



దోమకొండలో..



గోపాల్‌పేటలో వినాయక విగ్రహ నిమజ్జనం



మాచారెడ్డిలోని గజ్యానాయక్ తండాలో..



నస్రుల్లాబాద్‌లో యువభారత్ గణేశ్ మండలి ఆధ్వర్యంలో..



పట్టణంలోని కాకతీయ నగర్‌లోని సిద్ధివినాయక్ గణేశ్ మండలి ఆధ్వర్యంలో..





పట్టణంలో నిమజ్జనానికి తరలివెళ్తున్న గణనాథుడు, టేక్రియాల్ చెరువులో వినాయకుల నిమజ్జనం



గణనాథుడిని నిమజ్జనం చేస్తున్న చిన్నారులు

గ్రామాల్లో ఉత్సాహంగా లడ్డూ వేలం



పిట్లంలో ఆర్యవైశ్య గణేశుని లడ్డూను దక్కించుకున్న ఉప్పు కిష్టయ్య దంపతులు



దోమకొండలోని ముత్యంపేటలో..



మద్నూర్‌లో..

మద్నూర్(జుక్కల్) : డోంగ్లీ మండలంలోని మొగా గ్రామంలో సోమవారం రాత్రి సార్వజనిక్ గణేశ్ మండలి లడ్డూ వేలం పాట నిర్వహించగా గ్రామానికి చెందిన కందర్‌పల్లె రాహుల్ రూ. 1,12,116తో లడ్డూను సొంతం చేసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గతేడాది ఇదే గణేశ్ వద్ద లడ్డూ రూ. 1,00,116 పలికిందని వారు గుర్తు చేసుకున్నారు.

పిట్లం(జుక్కల్) : మండలంలో గణేశ్ నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. 9 రోజులపాటు పూజలు చేసిన వినాయకులని భక్తులు ఆదివారం అర్ధరాత్రి శోభాయాత్ర నడుమ, గంగమ్మ ఒడికి చేర్చారు. మండపాల వద్ద గణేశ్ ప్రసాదాన్ని సొంతం చేసుకునేందుకు భక్తులు పోటీ పడ్డారు. పిట్లం ఆర్యవైశ్య గణేశుని లడ్డూ రూ.1,11,111 పలికింది. ఈ లడ్డూను పిట్లంకు చెందిన ఉప్పు కిష్టయ్య వేలంలో ప్రసాదాన్ని దక్కించుకున్నారు.

దోమకొండ : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో వినాయక మండపాలు, శోభాయాత్ర వద్ద లడ్డూ వేలం నిర్వహించారు. ముత్యంపేట గౌడ సంఘం లడ్డూను గ్రామానికి చెందిన ముత్తగారి శిరీష్‌గౌడ్ రూ.11 వేలకు లడ్డూను దక్కించుకున్నారు. అదేవిధంగా రెడ్డి సంఘం లడ్డూను రూ. 9 వేలకు నగరం నరేందర్‌రెడ్డి దక్కించుకున్నారు. చింతమాన్‌పల్లి గ్రామంలో లడ్డూను గ్రామానికి చెందిన సార్ల రాజు రూ.20 వేలకు దక్కించుకున్నారు.

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని వెంకంపల్లిలో వినాయకుడి మండపం వద్ద ఆదివారంరాత్రి లడ్డూకు నిర్వహించిన వేలంపాటలో గ్రామానికి చెందిన చిలుకూరి బుజంగారెడ్డి రూ.64వేలకు దక్కించుకున్నారు. అదే గ్రామానికి చెందిన ఆకిడి సృజిత్ రెడ్డి రూ.37వేలకు మరో లడ్డూను, చిలుకూరి సురేందర్‌రెడ్డి రూ.2,100కు మరో లడ్డూను వేలంపాటలో దక్కించుకున్నారు.



డోంగ్లీలో..

మద్నూర్(జుక్కల్) : మండల కేంద్రంలోని శేత్‌కారి గణేశ్ మండలి వద్ద గణపతి చేతిలో ఉన్న లడ్డు వేలం వేయగా గ్రామానికి చెందిన ఆకుల్‌వార్ గంగాధర్ రూ.34,501కి దక్కించుకున్నాడని ఉత్సవ కమిటీ సభ్యులు సోమవారం తెలిపారు. అలాగే యాపిల్స్‌ను ఎస్ఎస్ క్రాకర్స్ గ్రూప్ వారు రూ.12,600 దక్కించుకున్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : గ్రామాల్లో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని కాంగ్రెస్ మండల క్రమశిక్షణ సంఘం సభ్యులు రాంచందర్‌రెడ్డి సూచించారు. నాగిరెడ్డిపేట మండలంలోని జలాల్‌పూర్, ఏర్రారం, చిన్నఆత్మకూర్, పెద్దఆత్మకూర్ గ్రామాల్లో కాంగ్రెస కార్యకర్తల సమావేశం నిర్వహించారు. తాండూర్ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి కిష్టయ్య, మాజీసర్పంచ్‌లు బాల్‌రెడ్డి, విఠల్ తదితరులున్నారు.



ముళ్ల చెట్లు తొలగింపు



నిజాంసాగర్(జుక్కల్) : మండల కేంద్రం నుంచి సోమూర్ చౌరస్తా వరకు ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న సర్కారి ముళ్ల చెట్లను సోమవారం జేసీబీ యంత్రం ద్వారా తొలగించారు. జుక్కల్ నుంచి సోమూర్ వెళ్లే ప్రధాన రహదారిపై ముళ్లపొదలు ఏపుగా పెరిగాయి. సదరు ముళ్ల పొదలను తొలగించాలని స్థానిక ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు నాయకులకు సూచించారు.

అధ్వానంగా భగీరథ పైప్‌లైన్

బాన్సువాడ రూరల్ : మండలంలోని బుడిమి గ్రామంలోని కొత్తాబాది రోడ్‌లో లీకేజీ గుంత నెలల తరబడి మురుగునీటితో దర్శనమిస్తోంది. బోర్లం గ్రామంలోనూ పైప్‌లైన్ లీకేజీలతో బురదనీరు సరఫరా అవుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. భగీరథ నీటిపై భరోసా తగ్గి ప్రజలు తిరిగి మినరల్ వాటర్‌ప్లాంట్లకు పరుగులు తీస్తున్నారు. అధికారులు స్పందించి లీకేజీలను అరికట్టాలని, స్వచ్ఛమైన తాగునీటిని ప్రజలకు సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.



బుడిమి గ్రామంలో లీకేజీ గుంత

కాంగ్రెస్, బీఆర్ఎస్ హయాంలోనే స్థలం కబ్జా

- భిక్కనూరు బీజేపీ మండలాధ్యక్షుడు ఉప్పరి రమేశ్



భిక్కనూరు : మండల కేంద్రంలో మూడు కోట్ల విలవచేసే వీడీసీ స్థలం కబ్జా వెనుక కొందరూ కాంగ్రెస్,బీఆర్ఎస్ నేతల హస్తం ఉందని బీజేపీ మండలాధ్యక్షుడు ఉప్పరి రమేష్ అన్నారు. సోమవారం ఆయన భిక్కనూరులో విలేకరులతో మాట్లాడుతూ ఆ స్థలం వీడీసీకి సంబంధించినదేనన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల హయాంలోనే కబ్జాకు గురైందని ఆయన ఆరోపించారు. ఈ స్థలం కోసం ప్రజాపోరాటంతో పాటు, న్యాయపోరాటం చేసేందుకు బీజేపీ సిద్ధంగా ఉందన్నారు.

భక్తిశ్రద్ధలతో పూజలు

- మహిళల కుంకుమార్చనలు
- గణపతి మండపాల వద్ద కోలాహలం
- పలుచోట్ల అన్నదానాలు



ఎల్లారెడ్డిలో శ్రీమాతాజీ గణేశ్ మండపం వద్ద కుంకుమార్చనలు చేస్తున్న భక్తులు



నీలకంఠేశ్వరాలయంలో..



బాన్సువాడలో గణేశ్ మండపం వద్ద అన్నదానం

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : ఎల్లారెడ్డి పట్టణంలోని ఓంశ్రీమాతాజీ గణేశ్ మండపంలో సోమవారం భక్తులు కుంకుమార్చనలు నిర్వహించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్వామి వారికి మహిళా భక్తులు కుంకుమార్చనలు చేశారు. అన్నదాన కార్యక్రమం చేశారు. గణేశ్ మండలి నిర్వాహకులు సంజు,సుధాకర్ తదితరులున్నారు.

బాన్సువాడ : బాన్సువాడ పట్టణంలో ప్రతిష్ఠించిన వినాయక మండపాల వద్ద సోమవారం అన్నదానం చేశారు. పాత బాన్సువాడలోని విజ్ఞాన్, విక్టరి, సంగమేశ్వర కాలనీ, వజ్రం, వినాయక మండలి, శివాజీ తదితర వినాయక మండపాల వద్ద అన్నదానం నిర్వహించారు. నేడు కొత్త బాన్సువాడలో వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు చేస్తున్నారు. బుధవారం పాత బాన్సువాడలో వినాయక నిమజ్జనం చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కల్కి చెరువులో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయనున్నందున మున్సిపల్ ఆధ్వర్యంలో భారీ క్రేన్లు ఏర్పాటు చేశారు.

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి నీలకంఠేశ్వరాలయంలో సోమవారం గణపతి హోమం నిర్వహించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద గణపతి హోమం అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నీలకంఠం, శ్రీకాంత్ ఉన్నారు.

ఘనంగా మిలాద్ ఉన్ నబీ



ఎల్లారెడ్డిలో మైనార్టీల ర్యాలీ



పిట్లంలో..

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డిలో మిలాద్ ఉన్ నబీ వేడుకలను సోమవారం ఘణంగా నిర్వహించారు. పట్టణంలోని హజ్రత్ షాబాషావాలీ దర్గా నుంచి గాంధీచౌక్, అంబేడ్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు గయాజుద్దిన్, శేకావత్, ఆరీఫ్, గఫార్ తదితరులున్నారు.

పిట్లం(జుక్కల్): మండల కేంద్రంలో మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మైనారిటీలు మసీద్‌లలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అన్నదానం చేశారు.

బిచ్కుంద(జుక్కల్) : మండలంలో మిలాద్ ఉన్ నబీని మైనారిటీలు ఘనంగా జరుపుకున్నారు. మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మౌలానా రిజ్వాన్ ఖాస్మి మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త ప్రపంచానికి శాంతి సందేశం అందించారన్నారు.

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : మండలకేంద్రం గోపాల్‌పేటలో మైనారిటీలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారే వరకు జాగరణ చేస్తూ మసీదుల్లో ప్రత్యేకప్రార్థనలు చేశారు.



హజ్జుల్‌లో..



గోపాల్‌పేటలో..

జుక్కల్ స్థితిగతులపై ఎమ్మెల్యే ప్రసంగం



నిజాంసాగర్(జుక్కల్) : అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా బర్కిలీలో ఆదివారం 43వ ఇన్నోవేషన్ ఫోరం సదస్సులో జుక్కల్ నియోజకవర్గ స్థితిగతులపై ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు షార్ట్ వీడియో ప్రదర్శించారు. గ్రామీణాభివృద్ధి వ్యూహాలు– ప్రజాసేవలో విశ్వాస ఆధారిత విలువల ప్రభావం అంశంపై వక్తగా ప్రసంగించారు.

ఫణిహారం రంగాచారికి నివాళులు



కామారెడ్డి టౌన్ : తెలంగాణ సాయుధ రైతాంగ 75వ వార్షికోత్సవం సందర్భంగా కామారెడ్డి ప్రాంతానికి చెందిన ఫణిహారం రంగాచారి చిత్ర పటం ఎదుట సీపీఐ నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి దశరత్ మాట్లాడుతూ రైతాంగ సాయుధ పోరాటంలో నైజాం నవాబులకు, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన చరిత్ర కమ్యూనిష్టులదని గుర్తు చేశారు. జిల్లా సహాయ కార్యదర్శి బాలరాజు, నాయకులు మల్లేష్ తదితరులున్నారు.

ఆధ్యాత్మికం

ఘనంగా కుంకుమ పూజలు



భిక్కనూరు : మండల కేంద్రంలోని శ్రీనగరేశ్వరాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహం వద్ద మహిళలు సోమవారం కుంకుమ పూజలు నిర్వహించారు. లలితా చాలీసాను పఠించారు.అన్నదానం నిర్వహించారు.

సిద్దరామేశ్వరాలయానికి విరాళం

భిక్కనూరు : భిక్కనూరు శ్రీసిద్దరామేశ్వరాలయంలోని మాత భువనేశ్వరీ దేవి ఆలయానికి దోమకొండ మండలం మాందపూర్‌నకు చెందిన గాంధారి వెంకటేష్–వరలక్ష్మి దంపతులు వెండి శఠగోపురాన్ని సోమవారం అందజేశారు. రూ. 27వేల విలువ చేసే 269 గ్రాముల వెండి శఠగోపురాన్ని అమ్మవారికి బహుకరించారు. ఆలయ ఈవో శ్రీధర్ పూజారి రాజేశ్వరశర్మ, మాజీ ఎంపీటీసీ చంద్రకాంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్యామల పాల్గొన్నారు.

